# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 20-01-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, ఏ.రేవంత్ రెడ్డి ఈరోజు నుంచి స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో పర్యటిస్తారు.**
3. **తెలంగాణలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా వ్యవసాయకూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**
5. **ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వం 4 కోట్ల మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

==========================

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రధానమంత్రి సంభాషించే మన్‌కీ బాత్ మనసులో మాట 118వ సంచికలో పలు విషయాలపై ప్రసంగించారు. దేశ యువత ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయని ప్రధానమంత్రి పేర్కొంటూ,

వాయిస్ ..38 సెకన్లు

ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను ఆధునీకరించి, పటిష్ఠం చేస్తోందని ప్రధాని కొనియాడారు. యువత అంకుర సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని దీంతో స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని చెప్పారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని.. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని నరేంద్ర మోదీ వెల్లడించారు.

-------------------------

ప్రకృతి విపత్తుల నుంచి ఆదుకునేందుకు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు-ఎన్డీఆర్ఎఫ్ ముందుంటాయని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో

జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ–ఎన్ఐడీఎం దక్షిణాది క్యాంపస్, ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ భవనాల ప్రారంభం, 20వ వ్యవస్థాపక దినోత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్‌తో కలిసి నిన్న పాల్గొన్నారు. తిరుపతిలోని రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ–ఆర్ఎఫ్ఎస్ఎల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు భవనాలను విజయవాడ నుంచి దృశ్య మాధ్యమం విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,

వాయిస్ .. 29 సెకన్లు

---

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు నుంచి స్విట్జర్లాండ్ లోని దావోస్ లో పర్యటిస్తారు. 'బ్రాండ్ ఏపీ ప్రమోషన్' పేరుతో దావోస్‌లో ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల బృందం ఐదు రోజుల పాటు పర్యటించనుంది. చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్, ఇతర అధికారులు దావోస్‌లో పర్యటిస్తారు.

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి బృందం కూడా ఈరోజు నుంచి దావోస్‌లో పర్యటించనుంది. ఈనెల 22వ తేదీ వరకు దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొననుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను గురించి ముఖ్యమంత్రి ఈ వేదికపై వివరించనున్నారు.

---

తెలంగాణలోని భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిన్న ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని చెప్పారు. మండల పరిధిలోని చెరువులు, అడవుల సంరక్షణకు పర్యావరణ హిత పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తోందని భట్టి విక్రమార్క వివరించారు.

---

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మంత్రి నిన్న శంఖుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పరిరక్షణకు 11 వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫించన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, వంటివి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి వివరించారు.

---

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వం 4 కోట్ల మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. విశాఖ పట్నంలోని గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాలలో నూతనంగా నిర్మించిన 50 పడకల డాక్టర్ హెడ్గే వార్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి నిన్న ప్రారంభించారుఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహార అలవాట్లు, జీవనశైలిలో వస్తోన్న మార్పులు కేన్సర్ కు ప్రధాన కారణంగా మారుతున్నాయని చెప్పారు. స్క్రీనింగ్ పరీక్షలతో పాటు 6 నెలలు నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు 44 రకాల వ్యాధులను గుర్తించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా గుడిలోవ విజ్ఞాన విహార్ 4 దశాబ్దాలకు పైబడి సేవలు అందిస్తోందని మంత్రి వివరించారు.

---------------------------

తెలంగాణలో కొత్తగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసి, సన్నబియ్యం పంపిణీ చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గాను మంత్రి నిన్న సందర్శించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, రేషన్ కార్డుకు అర్హత ఉండి పొందలేని వారు మళ్లీ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేసే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలుపుతూ,

వాయిస్...25 సెకన్లు

---------------------------

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ఈనెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "భారత్ పర్వ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 26 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయి. ఇందులో భాగంగా మిషన్ లైఫ్, ఒక జిల్లా –ఒక ఉత్పత్తి, దేఖో అప్నా దేశ్ , ఓకల్ ఫర్ లోకల్ వంటి పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించే చేనేత హస్త కళలు, వంటలు తదితర అంశాలపై స్టాళ్లను ఏర్పాటు చేశారు.

---------------------------

తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుంచి సంక్షేమ పథకాల పండుగ జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మంత్రి నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ... 33 సెకన్లు

=====================